వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 25 ఫిబ్రవరి 2023

## ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి భాస్కర్ కాటమనేని



రాయచోటి.ఫిబ్రవరి24 ప్రభాతవార్త

ప్రకాశం, నెల్లూరు, చిత్తూ రు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్‌గా నియమితులై జిల్లాకు విచ్చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి భా స్కర్ కాటమనేని ఐఏఎస్‌ను అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లో స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సా రియా, డిఆర్‌వో సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర ్బంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జిల్లా లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై సుధీర్గంగా చర్చించి ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని భాస్కర్ కాటమనేని ఆదేశించారు.



లోకేష్‌పాదయాత్రలో పాల్గొన్న ఖాదర్‌బాష, సుబ్బారెడ్డి తదితరులు

# ప్రజల ప్రాణ భద్రత... సామాజిక బాధ్యత

### రహదారుల భద్రత కోసం.. అధికారుల అప్రమత్తం, సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు





కడప .ఫిబ్రవరి24 ప్రభాతవార్త

ప్రజల ప్రాణ భద్రత.. మనందరి సామాజిక బాధ్యత అని, ఆ దిశగా జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు.. ప్రతి ఒక్కరూ అప్రమత్తం, మన్వయంతో పని చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్యాత్యేక దృష్టి సారించి.. వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్, రవాణా, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖల అధికారులు ఐరాడ్ ద్వారా ప్రతీ రోడ్ ప్రమాదానికి గల కారణాలను, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు విధిగా నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో జాతీయ రహదారుల పరిధిలో 60, రాష్ట్ర రహదారుల పరిధిలో 4 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని వాటికి సంబంధించి ఆయా శాఖల పరిధిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న ప్రాంతాల్లో బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలని పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బాంక్ వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై గత నెలలో జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 108 లో విధులు నిర్వహించే టెక్నీషియన్ ల నైపుణ్యతను మొరోసారి పరీక్షించి.. మెరుగు పరచాలన్నారు.

**నగరంలో మూడు ఆసుపత్రులకు ఎమర్జెన్సీ వైద్య సేవలు అనుమతులు**

అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి అన్ని సమయాల్లో అత్యవసర చికిత్సలు అందించేందుకు నగరంలోని.. శ్రీ హెూలిస్టిక్, సన్ రైస్, హిమాలయ ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రమాదాల్లో వాహన డ్యామేజీ, క్షత గాత్రులైన ప్రయాణీకులను మేజర్, మైనర్, నాన్ ఇంజురీ అనే కేటగిరీలుగా విభజించి వివరాలను రికార్డు చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు, ఇతర వాహ నాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై సీసీ కెమెరాల ఏర్పాట్లపై కార్యాచరణ నివేదికని వచ్చే సమావేశంలో నివేదించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో కమర్షియల్ ఏరియాల్లో.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు భద్రతా పర్యవేక్షణ చర్యల్లో మున్సిపల్ కమిషనర్లు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. రోడ్డు మార్గంలో ప్రతి టర్న్ వద్ద రేడియం సూచికలు ఏర్పాటు చేయాలని, తరచూ ప్రమాదాలు జరిగే పాయింట్లను గుర్తించి.. అక్కడ ప్రమాదాలకు కారణాలు గుర్తించి.. ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా.. యువతకు వాహనాలను కొనిచ్చే తల్లిదండ్రులు కూడా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేయలని సూచించారు. అతి వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యవసర సమయాల్లో ఎయిర్ అంబులెన్స్‌ను ఉపయోగించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బు రాజన్, కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్టిఓ సుశీల, ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఎంవీఐలు, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, డి.సి.హెచ్.ఎస్, మెడికల్ సూపరింటెండెంట్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల ఎస్.ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఇరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్, సెక్టోరల్ అధికారులు సంయుక్తంగా

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలి

### -పోలీస్, సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

### -ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహిద్దాం

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గిరీషా పిఎస్





రాయచోటి .ఫిబ్రవరి24 ప్రభాతవార్త

పోలీస్, సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి కేంద్రాలలోని సౌకర్యాలను పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గిరీషా పిఎస్ పోలీస్, సెక్టోరల్ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టర్‌లోని స్పందన హాల్లో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దామని, ఎన్నికలలో పోలీస్, సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి కరెంట్, టాయిలెట్స్, పర్నీచర్, ర్యాంప్‌లు తదితర సౌకర్యాలను గుర్తించాలని సౌకర్యాలు లేని చోట సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వల్నరబిలిటి, క్రిటికల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల రిపోర్టు యుద్ధప్రాతిపదికన పంపాలని ఆర్డివోలను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది 10 శాతం రిజర్వ్ పెట్టుకుని, అవసరం ఉన్నచోట వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలోపు ఎవరికి అనుమతి ఇవ్వకూడదన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో గతంలో జరిగిన సంఘటనలు, బైండోవర్ వివరాలను స్థానిక పోలీస్ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలన్నారు. సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలలో పటిష్టమైన బందోబస్తు**

**: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

ఎమ్మెల్సీ ఎన్నికలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. అధికారులందరూ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలన్నారు. పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. బైండోవర్స్ గత ఎన్నికలలో జరిగిన సంఘటనలు, అటువంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి ముందస్తుగా పోలీస్ పికెటింగ్ పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సా రియా, డిఆర్‌వో సత్యనారాయణ, ఆర్డివోలు, డిఎస్పీలు, పోలీస్‌అధికారులు పాల్గొన్నారు.

## మోదీతోనే దేశ భవిష్యత్తు..



రాయచోటి రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

భారతీజయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోనే దేశ భవిష్యత్తు సాధ్య పడిందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యకుమార్, అన్నమయ్య జిల్లా రాయచోటిలో పలు శుభకార్యమాలలో, బీజేపీ నాయకుడు నిర్మల్ కుమార్ గృహ ప్రవేశం కార్యక్రమంలో సత్యకుమార్ పాల్గొన్నారు. రాయచోటి పట్టణానికి చెందదిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు అరమాటి శివగంగిరెడ్డి, రాష్ట్ర మేధావుల సంఘ సభ్యులు పాలగిరి శ్రీనివాసరాజుతో పాటు భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరికి సంప్రదాయ బద్ధంగా శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. పార్టీ శ్రేణులను ఆత్మీయంగా పలకరించి వారిలో ఉత్తేజాన్ని నింపారు. ఏపీలో అందరి సహకారంతో రాబోవు రోజుల్లో కమలం గుర్తును గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. అన్ని రంగాల్లో మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందంటే ప్రధాని ఘనతే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాత్యా ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల

# నిర్లక్ష్యం వల్లే స్వర్ణ కుమారి మృతి

### ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన







మృతి చెందిన సువర్ణ కుమారి, మాట్లాడుతున్న కుటుంబ సభ్యులు, ఆసుపత్రి పోటో

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణం గాంధీ రోడ్డు లోని కాత్యా ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా స్వర్ణకుమారి అనే మహిళ మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఆమె కుటుంబ సభ్యుల కథనం మేరకు మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన స్వర్ణ కుమారి కొండాపురం మండలం చౌటపల్లి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా పనిచేస్తుంది. ఆమె రెండవసారి గర్భం దాల్చి 5 నెలలు నిండినప్పటినుండి ప్రొద్దుటూరు గాంధీ రోడ్డు లోని కాత్యా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటుంది నెలలు నిండిన అనంతరం కాన్పుకై ఆసుపత్రిలో చేరింది. గురువారం ఉదయం వైద్యులు కాన్పు చేసే సక్రమంలో బిడ్డను సురక్షితంగా ఉంచగలిగారు కానీ ఆపరేషన్ చేసే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా మహిళకు అధిక రక్తస్రావం కావడంతో వైద్యులు 9 బాటిల్లు రక్తాన్ని ఒకే రోజులో ఎక్కించారు. వైద్యులపై అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తమకు తెలిసిన వైద్యుని పిలిపించుకొని ఆమెను చూడగా చాలా సీరియస్ కండిషన్లో ఉంది వెంటనే బెంగళూరుకు తరలించాలని సూచించాడు అప్పటి వరకు ఆసుపత్రి వైద్యులు కుటుంబ సభ్యులకు ఎలాంటి సూచనలు చేయకపోవడంపై కుటుంబ సభ్యులకు అనుమానం కలిగింది వెంటనే పేషంటు స్వర్ణ కుమార్ రెడ్డి బెంగళూరుకు అంబులెన్స్ లో తరలించారు మార్గమధ్యంలో స్వర్ణకుమారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి తీసుకున్న వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. కాన్పు ఆపరేషన్ చేసే ముందుగానే డబ్బులు చెల్లించామని మొత్తం 80 వేల దాకా ఖర్చు చేశామని, కాన్పు చేసే సమయంలో సిసి పుటేజీలను తమకు అందజేయాలని కుటుంబ సభ్యులు వైద్యులను నిలదీశారు. కానీ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆసుపత్రిలో చేర్చుకొని ఆపరేషన్ చేశామని వైద్యులు చెప్పడం కొసమెరుపు.

**అధిక రక్తస్రావం వల్లే..**

స్వర్ణ కుమారికి ఆప రేషన్ చేసే క్రమంలో అ ధిక రక్తస్రావం జరగడం వల్లే మృతి చెందిందని అందులో తమ తప్పు లేదని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కాత్యా తెలిపారు.



మట్లాడుతున్న డాక్టర్ కాత్యా

**ప్రతి వైద్యుడు ప్రాణం నిలపాలని చూస్తారు : ఎమ్మెల్యే**

ప్రతి మనిషి అనారోగ్యంతో చికిత్సను పొందేందుకు వైద్యుల దగ్గరకు వెళతారని, వారిని ఆరోగ్యంగా ఉంచడానికి చికిత్స చేస్తారు తప్ప ప్రాణాలు తీయడానికి ఏ వైద్యుడు చికిత్స చేయరని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కాత్యా ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందిన స్వర్ణ కుమారి కుటుంబ సభ్యులు తన దగ్గరికి వచ్చి ఆసుపత్రిలో జరిగిన విషయాన్ని తెలిపారు అన్నారు అందుకే తాను ఆసుపత్రికి చేరుకొని జరిగిన విషయాలను వైద్యులతో చర్చించానన్నారు. ఆపరేషన్ చేసే క్రమంలో అధిక రక్తస్రావం వల్ల మహిళ ప్రాణం పోవడం దురదృష్టకరమన్నారు. కేవలం అధిక రక్తస్రావం వల్లే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఆపరేషన్ చేసే క్రమంలో జరిగిన పొరపాటు గాని గుర్తించాలని తెలిపారు అలా కాకుండా వైద్యులపై మానసికంగా శారీరకంగా దాడులకు దిగడం సమాజానికి మంచిది కాదన్నారు. ఆసుపత్రి వైద్యులతో చర్చించి బాధిత కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిలా గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్‌లు పనిచేయాలి -ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



చిన్నమండెం .ఫిబ్రవరి24 ప్రభాతవార్త

ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిలా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్‌లు పనిచేయాలని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెం మండల గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్‌లు సమావేశంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ఆశయాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాల్సి న బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అని ముద్రించిన కరపత్రాలతో గత ప్రభుత్వంలో చంద్రబాబు ఏమి చేశాడో మన జగనన్న ఏమి చేశాడో ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్నికల సమయంలో రెండు పేజీల మ్యానిఫెస్టో పెట్టి అధికారంలోకి వచ్చిన మూడన్నరేళ్ల పాలన కాలంలో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. డ్వాక్రా రుణాలు, బంగారు రుణాలను బేషరతుగా మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి రాగానే చెప్పిన హామీలను అమలు పరచక ప్రజలను మోసగించారన్నారు. ప్రజలలో విశ్వాసం ఉంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఎందుకు ఒంటరిగా పోటీ చేయడం లేదని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ పెట్టి రెండవ ప్రయత్నంలో అదికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు జరగనున్న ఎన్నికలు ధర్మానికి అధర్మానికి జరుగుచున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సా ర్ హయాంలో 108, 104, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందాయని, జగన్ పాలనలో అమ్మఒడి, విద్యా దీవెన, నాడు నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి, జగనన్న కాలనీలు, గ్రామ సచివాలయంలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు నిర్మాణాలతో గ్రామాల రూపురేకలు మారుతున్నాయన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందడం జరిగిందన్నారు. కులాలు మతాలు పార్టీలు, వర్గాలు చూడడం లేదన్నారు. ఎంతో వెనుకబడిన రాయచోటిని జిల్లా కేంద్రం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ పాలనలో బడుగు బలహీన, మైనార్టీల, పేదలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జరుగుచున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో 11 మంది బీసీలకు సీట్లు ఇవ్వడం చారిత్రాత్మక మన్నారు. వడ్డెరలకు రెండు సీట్లు ఇచ్చారన్నారు. 53 కార్పోరేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెడ్‌పి మాజీ వైస్ చైర్మన దేవనాథరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు తన వృద్దాప్యంలో ఉనికిని కాపాడుకునేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. చంద్రబాబు చేసు్తన్న దుష్ప్రచారాలను తిప్పికొడుతూ 2024 ఎన్నికలలో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నజీర్ అహమ్మద్, తొగటవీరక్షత్రియ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం వీరాంజనేయప్రసాద్, వైస్ ఎంపిపి ఎజాస్ అలీఖాన్, రాష్ట్ర కురబ సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ పడిగల రమణ, కోఆప్షన్ నెంబర్ గౌస్ సాబ్, మాజీ సర్పంచ్ సలీం, ఎంపిటిసిలు రమేష్, వెంకటప్పనాయుడు, శ్యామ్ చంద్ర, రెడ్డెప్ప తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ

# పారదర్శకంగా అందించాలి

### కర్నూలు జోన్ ఆర్‌జేడీ పద్మజ



సమావేశంలో మాట్లాడుతున్న కర్నూలు జోన్ ఆర్‌జేడీ పద్మజ

పీలేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః

అ ంగన్‌వాడీ కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సా ర్ సంపూర్ణ పోషణ పారదర్శకంగా అందించాలని కర్నూలు జోన్ ఆర్‌జేడీ పద్మజ , ఐజీడీఎస్ ఇన్‌చార్జి పీడీ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక సీఎల్‌ఆర్‌సీ కార్యాలయంలో పీలేరు, కేవి.పల్లె, అంగన్‌వాడీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాటా్లడుతూ జిల్లాలో 2275 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 9 ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. 1.35లక్షలు మంది పిల్లలు ఉన్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలందరికి ఆధార్ ఎన్‌రోల్‌మెంటు తప్పనిసరిగా చేయించాలన్నారు. ఇప్పటికే 35వేల మందికి ఎన్‌రోల్‌మెంటు చేయడం జరిగిందన్నారు. మిగిలినది మార్చి 15లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 10575 మంది గర్భవతులు, 10952 మంది బాలింతలు ఉన్నారన్నారు. వీరికి వైఎస్సా ర్ పోషణ విధిగా అందించాలన్నారు. నాడు-నేడుపథకంలో రూ.3.26కోట్లు 141 భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరు పట్టిక నమోదుచేయాలన్నారు. ప్రతినెల పిల్లలకు ఎత్తు, బరువు నమోదుచేసి ఆన్‌లైన్‌లో ఉంచాలని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బాలామతం 14 రకాల వంటలు తయారు చేయవచ్చునన్నారు. దీనిపై తల్లులకు అవగామన కల్పించాలన్నారు. కేంద్రాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు తప్పక ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పీడీవీ రాజమ్మ, డీఎల్‌పీఓ నారాయణ, సూపర్‌వైజర్లు స్వరూప, స్వర్ణ, ఉమ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - తీవ్రమైన నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి

### - నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్




కడప క్రైం, ఫిబ్రవరి 24,

ప్రభాతవార్త:

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో, మహిళలపై జరిగిన నేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. సైబర్ నేరాలపై ముమ్మరం చేయాలని అలాంటి వారిని గుర్తించి బాధితులను చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ పూజితా నీలం, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కేంద్రందిి-అవినీతి రాష్ట్రానిది

### రాష్ట్రంలో కక్షసాధింపు తప్పా అభివృద్ధి శూన్యం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు



సమావేశంలో మాట్లాడుతున్న సోమువీర్రాజు

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విలువైన వనరులను దోపిడి చేసేందుకు రెండు పారీటలు అధికారాన్ని కోరుకొంటున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. శుక్రవారం అన్నమయ్యజిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి ఆయన స్వగృహంలో బిజెపినాయకులతో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కేంద్రందిి, అవినీతి రాష్ట్రానిదేనని అన్నారు. ఇసుక, మద్యం, ఎర్రచందనం, ఎర్రమట్టితో దోపిడి జరుగుతోందన్నారు. ఎక్కడ వనరులు ఉంటే వాటిని దోచుకోవడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు కలసి ప్రయత్నిస్తున్నట్లు గుర్తు చేశారు. అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం కక్షసాధింపు చర్యలే జరుగుతున్నట్లు చెప్పారు. చంద్రబాబునాయుడు ఎక్కడ వెలితే అక్కడ పోలీసులు చేత అడ్డుకోవడం జరుగుతోం దన్నారు. 2014నుంచి రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. కేవలం కేంద్ర నిధులతో మాత్రమే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. విశాఖపట్టణం. చెన్నై, చెన్నై-హైదరాబాద్, చెన్నై-బెంగుళూరు మూడు పారిశ్రామిక కారిడార్ల వల్ల రూ.1.80లక్షల మందికి రావడం జరిగిందన్నారు. రాజధాని అమరావతి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ఇస్తే అప్పట్లో చంద్రబాబునాయుడు దుర్వినియోగం చేశారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి రూ.1.10లక్షలతో సబ్సిడీ చొప్పున 25లక్షల ఇండ్లు మంజూరు చేస్తే ఇప్పటి వరకు ఒక ఇల్లు కూడా పూర్తి చేయని పరిస్థితిలో ఉందన్నారు. ఇళ్ళకు సంబంధించిన స్థలాలు కొనుగోలు విషయంలో జగన్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని తెలిపారు. ఎన్‌ఆర్‌జిఎస్ నిదులు కింద గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌ల భవనాలను నిర్మిస్తున్నారని తెలిపారు. టిడిపి, వెస్‌ఆర్ సిపి రెండు పార్టీలు కుటుంబ పాలన చేస్తున్నాయని ఇందుకు బిజెపి దూరమని గుర్తు చేశారు. రాష్ట్రనికి ఎప్పటికి అమరావతి రాజధానే అని గుర్తు చేశారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి బిజెపి తరపున పోటీ చేస్తున్న దయాకర్‌ను గెలిపించుకునేలా మూడు జిలాలల్లో విస్తృత ప్రచారంచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మదనపల్లె బిజెపి అసెంబ్లీ ఇన్‌చార్జ్ భగవాన్, నాయకులు పులి నరేంద్రరెడ్డి, పచ్చిపాల వసంతకుమార్, అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత వల్లే మాతాశిశుమరణాలు

### చైల్డ్‌హెల్త్ రాష్ట్ర నోడల్ అధికారి విజయకుమార్

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



గర్భిణీల్లో రక్తహీనత తగ్గిస్తే మాతాశిశుమరణాలు తగ్గుతాయని చైల్డ్ హెల్త్ రాష్ట్ర నోడల్ అధికారి విజయ కుమార్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం మదనపల్లెలోని అర్బన్, హెల్త్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతతో మాతాశిశుమరణాలు సంభవి స్తున్నాయన్నారు. వైద్యసిబ్బంది గ్రామాల్లో పర్యటించి రక్తహీనత కేసులను గుర్తించా లన్నారు. వారికి ఐరన్ మాత్రలు పంపిణీతో పాటు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు వేయాలన్నారు. మహిళ గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం పొందే వరకు వారి ఆరోగ్యంపై పర్యవేక్షణతో పాటు ఈసీజి, స్కానింగ్ చేయించా లన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకోచ్చునన్నారు. ఈ ప్రకారం వైద్యం అందిస్తే మాతాశిశుమరణాలు తగ్గుముఖం పడుతాయని వివరించారు. రక్తహీనతతో బాధపడుతున్న బాధితులను హైరిస్క్ కేసులుగా నమోదు చేయా లన్నారు. ప్రసవం పొందే వరకు వీరి ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. పట్ట ణ, గ్రామీణ ప్రాంతాల్ల సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. ఇంటింటి సర్వేను వేగవంతం చేసి రక్తహీనత బాధితులను గుర్తించాలన్నారు. ఐరన్ మాత్రలు పంపిణీతో పాటు ఇరన్‌సుక్రోజ్ వేయించా లన్నారు. అనంతరం అర్బన్ హెల్త్‌సెంటర్ల రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫి, వైద్యాధి కారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

పెద్దమండ్యం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో ముగ్గరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దమండ్యం సమీ పంలోని కుషావతీనది బ్రిడ్జిపై శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నా యి. మండలంలోని పాపేపల్లె గ్రామం వెలిగింటివారిపల్లెకు చెందిన అక్కు లప్ప బేల్దారి, ఎంవెంకటయ్య, రేపన వెంకట్రమణ వీరు ద్విచక్ర వాహనంలో చిన్నమండెంకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.40గం. సమయంలో పెద్దమవద్యం కుషావతీనది బ్రిడ్జిపై ఎదు రుగా వస్తున్న గాలివీడు నుండి మదన పల్లెకు వెళుతున్న పాలలారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గరికి కాళ్ళు విరిగి ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. అనంతరం హుటాహుటిన 108వాహనంలో మదనపల్లెఏరియా ఆసు పత్రికి తరలించారు. పోలీసు ప్రమాద సంఘటనను పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ సిబ్బంది తెలిపారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

### రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి హనీఫ్

కలికిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



పీలేరు నియోజకవర్గంలో త్వర లో జరగనున్న తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్రను టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ పిలుపునిచ్చారు. శుక్రవారం టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పలు మండలాల్లో హనీఫ్ పర్యటించారు. ఈసందర్భంగా మైనార్టీ నాయకులు, టిడిపి కార్యకర్తలతో సంప్ర దిస్తూ యువగళం పాదయాత్ర కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నారు. పీలేరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో యువకులు యువనేత నారాలోకేష్ వెంట నడిచే విధంగా ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

వేర్వేరు చోట్ల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయ పడ్డారు. పెద్దమండ్యం మండలం బండమీదపల్లెకు చెందిన మల్లికార్జున(38) రమణమ్మ(33) దంపతులు శుక్రవారం సొంతపనులపై ద్విచక్రవాహనంలో పెద్ద మండ్యంకు వెళ్ళారు. అక్కడి నుంచి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా దారిలో ఎదురూ వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. పిటిఎం మండలం కాట్న గల్లుకు చెందిన చెన్నకేశవులు (50) ప్యాసింజర్ ఆటోలో మదనపల్లెకు వెలు తుండగా దారిలో పట్టుతప్పికిందపడ్డాడు. ఈ ప్రమాదాల్లో తీవ్రంగాయపడిన బాధితులను స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ముగ్గురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకుయత్నించారు. చౌడేపల్లి మండ లం యానాదిపాలెంకు చెందిన పెద్దబ్బ భార్య వసంత(35) కూలిపనులు చేస్తుం దేది. కాగా శుక్రవారం కుటుంబ సమస్యలపై భర్తతో గొడవపడింది. దీంతో మన స్థాపం చెంది కల్లుపాలు తాగి ఆత్మహత్యకు యత్నించింది. నిమ్మనపల్లె మండలం నాయునివారిపల్లెకు చెందిన జయచంద్ర(36) వ్యవసాయం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితం మీద విరక్తితో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. కురబలకోట మండ లం ముదివేడుక్రాస్‌కు చెందిన విశ్వనాథ్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నిం చాడు. గమనించిన స్థానికులు బాధితులను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## సర్పంచికి సన్మానం

పీలేరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



స్థానిక పంచాయతీ కార్యాలయంలో బిస్మిల్లా ఆటోయూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు సర్పంచి డాక్టర్ హబీబ్ బాషాను శుక్రవారం ఘనంగా సన్మా నించారు. పంచాయతీరాజ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భం గా బిస్మిల్లా ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోడేషావలి మాట్లాడుతూ ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ ఉపాధ్యక్షులు బాబు, వెంకటేష్, లవకుమార్, రాజేంద్ర, శివ, నాగరాజు, మస్తాన్ ఖాజా, చోటు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం..!

### తెలుగుయువత అధ్యక్షులు మహేంద్రరెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



పీలేరు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో మూడురోజుల పాటు జరగనున్న నారాలోకేష్ యువగళం పాదయాత్రను తెలుగుయువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు నియోజకవర్గ తెదేపా అనుబంధ సంఘం తెలుగు యువత విభాగం అధ్యక్షులు మహేంద్రరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, మండలాల్లో వరుసగా మూడు రోజులు పాటు జరిగే పాదయాత్ర ఉంటుందని అన్నారు. తెదేపా యువత కు భవిష్యత్తులో మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు నారా లోకేష్ పాద యాత్ర చేపట్టినట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే వారు యువగళం పేరుతో కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో గుర్తింపు కార్డు లు పొందాలని అన్నారు. పీలేరు నియోజక వర్గంలో మండలాల వారిగాయువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## అరుణాచలంకు ఆర్టీసిచే ప్రత్యేక బస్సు సర్వీసు

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

మార్చినెల 6న సోమవారం పౌర్ణమి రోజున అరుణాచలంకు ప్రత్యేక ఆర్టీసి బస్సును నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. మదనపల్లె ఆర్టీసి బస్టాండు నుంచి అల్ట్రా డీలెక్స్ బస్సు ఉదయం 9.30గంటలకు బయలుదేరి అరుణాచలం లో గిరిప్రదక్షణ అయిత తరువాత మరుసటి రోజు ఉదయం 9గంటలకు మదన పల్లెకు చేరునని తెలిపారు. టికెట్టు ధర రూ.790లు ఒకొక్కరికి (రాను మరియు పోను)చార్జీలుగా ఉంచామన్నారు. అవసరమైన యాత్రికులు రిజర్వేషన్ కోసం ఆర్టీసి బస్‌స్టేషన్‌లోని రిజర్వేషన్ కౌంటర్‌లో సంప్రదించాలని తెలిపారు. లేదా 9959225677, 9160186645నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## జిల్లా ఆసుప్రతిలో మగబిడ్డ మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ఓ మగబిడ్డ చికిత్స పొం దుతూ మృతి చెందాడు. చిత్తూరుజిల్లా పుంగనూరు మండలం ఈడిగపల్లెకు చెందిన వెంకటేష్ భార్య లోకేశ్వరీ మూడునెలల క్రితం జిల్లా ఆసుపత్రిలో మొదటి కాన్పులో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ ఐదురోజులుగా దగ్గు జలుబు తో బాధపడుతుండడంతో మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. కాగా శుక్రవారం బిడ్డకు ఊపిరాడక పోగా పరిస్తితి విష మంగా మారడంతో ఇంజక్షన్ వేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసు పత్రికి రెఫర్ చేశారు. అక్కడ బిడ్డ చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. అయితే ప్రైవేటు ఇసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే బిడ్డ మృతి చెందాడని బాధిత కుటుంబీకులు ఆరోపించారు. అనంతరం బిడ్డను తీసుకొని ప్రైవేటు అసు పత్రికి వెళ్ళి అక్కడి సిబ్బందితో గొడవకు దిగారు. ఆ తరువాత బిడ్డను తీసుకొని ఇంటికెళ్ళిపోయారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

## చోరీ కేసులో అంతర్‌రాష్ట్ర నిందితుడు అరెస్టు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ద్విచక్రవాహన చోరీకేసులో పరారీలో ఉన్న అంతర్రాష్ట్ర నిందితుడిని శుక్ర వారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండవ పటటణ సిఐ మురళీ క్రిష్ణ చెప్పారు. సిఐ కథనం మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలోని కెళ్ళాంబ పురానికి చెందిన సురేష్ బుచ్చినాయుడుఖండ్రిగ మండలం తంగేడు పాలెం గ్రామానికి చెందిన కాళీముత్తు ద్విచక్రవాహనాలు చోరీ చేసేవారు. వాహన తనఖీ ల్లో భాగంగా గతనెల 31న సురేష్‌ను అరెస్టు చేసి అతని నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న కాళీ ముత్తు ను శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. కార్య క్రమంలో ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు గోల్డన్‌యారో అవార్డులు

కురబలకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



అన్నమయ్యజిల్లా విద్యార్థులకు గోల్డన్‌యార్ అవార్డులు ప్రధానం చేసినట్లు ఎంఈఓ ద్వారకనాథ్ తెలిపారు. హర్యానరాష్ట్రం తల్వాల్ జిల్లాలో భారత్ స్కౌట్ అండ్‌గైడ్స్ కార్యాలయంలో జరిగిన గోల్డన్‌యారో కార్యక్రమాల్లో అన్న మయ్య జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనపరడంతో 15మంది విద్యార్థు లకు ప్రెసిడెంట్‌ఆఫ్ భారత్ స్కౌట్‌అండ్‌గైడ్స్ డాక్టర్ అనీల్‌కుమార్‌జైన్ చీఫ్ నేష నల్ కమీషనర్ డాక్టర్ కెకె.కండేవాల్ చేతుల మీదుగా అన్నమయ్య జిల్లా ప్రభుత్వా పాఠశాల విద్యార్థులు పొందారని ఎంఈఓ తెలిపారు. ఈ విద్యార్థులను కురబలకోట మండలం నుంచి చరితకుమార్‌రెడ్డి, కార్తీక్, భువనేష్‌కుమార్, నవీన్ కుమార్, శ్రీనివాసులు, అభిషేక్‌లు మదనపల్లె మండలం నుంచి ఇద్దరు విద్యా ర్థులు నార్లపల్లెనుంచి ఒక విద్యార్థి, వాల్మీకిపురం మండలం నుంచి ఐదు మంది విద్యార్థులు అవార్డులు స్వీకరించారు. విద్యార్థులను భారత స్కౌట్ అండ్‌గైడ్స్ రాష్ట్ర కార్యదర్వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, అన్నమయ్య జిల్లా డిఈఓ రాఘవరెడ్డి, ఎంఈఓలు ద్వారకనాథ్, వెంకటరత్నం, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## ధర..శూన్యం

### –మొక్కజొన్న దిగుబడి ఆశాజనకం

రామసముద్రం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ప్రకృతిని నమ్ముకొని భూమిపై ఆధారపడి ఒక పంట పోతే మరో పంట వస్తుందన్న ఆశతో మొక్కజొన్న పంట దిగుబడి బాగా వచ్చినా..పంటకు గిట్టు బాటు ధర లేదు..చేసిన అప్పులు తీర్చలేక అప్పులు పాలైన రైతన్నలు..ఇలా పద మటి రైతన్నలు పంటలపై జీవనం సాగిస్తొంది. తాను జీవనం కొనసాగిస్తు వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పిస్తున్నారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడి రాకున్నా రబీసీజన్‌లో పంటరాక పోతుందా అనే ఆశతో కష్టమొచ్చినా మొక్కవోని ధైర్యంతో పట్టువదలని బట్టివిక్రమార్కుడిలా జీవనయానం సాగిస్తున్న రైతాంగానికి వ్యవసాయం ఆశలజూదంగా మారింది. అయినా వ్యవసాయం మానకుండా భూమిని నమ్ముకుని జీవిస్తున్న భూమిపుత్రుడు రైతన్న, సమాజానికి రైతన్న వెన్నుముక అని, రైతుల సంక్షేమం తమ ఆశయమని నిత్యం చిలక పలుకులు పలికే పాలకవర్గాలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిం చడంలో ఘోరంగా విఫలం చెందుతున్నారు. ఇటీవల సాగుచేసిన మొక్కజొన్న సాగు ఆశాజనకంగా దిగుబడి వచ్చింది. గిట్టుబాటుధర లేనందున రైతులు అవే దన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు వచ్చే అవకాశం లేకుండా పోవ డంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమై పోతున్నామని పలువురు రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న సాగు చేసేందుకు ఒక ఎకరా కు రూ.15వేల నుంచి 20వేల వరకు పెట్టుబడి ఖర్చు పెట్టారు. కౌలు రైతులు అయితే మరికాస్త పెట్టుబడి పెట్టాలి. ఎకరాకు దిగుబడి 12నుంచి 15క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది. ధరమాత్రం క్వింటా రూ.1300 ఉంది. గత ఏడాది ఎకరాకు 25క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది దిగుబడి అంతంతమాత్రం ఉండ డంతో ధర కూడా పలకపోవడం విచారకరం. పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని పలువురు రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## నమ్మకంమీదే పదవులు కట్టబెడుతాం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః



పార్టీ పదవులు కట్టబెట్టామంటే ఆవ్యక్తులు నిస్వార్ధంగా ప్రజల కోసమే పని చేస్తారన్న నమ్మకంతోనే స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నా రు. మండలంలోని కంభంవారిపల్లెకు చెందిన మాజీ సర్పంచి ఆనంద్‌కు అన్న మయ్య జిల్లా వైకాపా రైతు సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ శుక్రవారం తన అనుచరులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసి ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి కతజ్ఞతలు తెలియ జేశారు. ఎంతో నమ్మకంతో రైతు సంఘం జిల్లా అధ్యక్షతన పదవిని ఇచ్చినందుకు ఎంపీ, ఎమ్మెల్యే, హరీష్‌రెడ్డిలకు ఆయన కతజ్ఞ తలు తెలి య జేశారు. తాను శక్తి వంచన లేకుండా రైతుల అభివద్ధి కోసం రైతుల సమస్య పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో కేవి.పల్లె మండల వైకాపా నాయకులు గజ్జలశీనురెడ్డి, ఎల్లయ్య, ద్వారకనాథ్ రెడ్డి, హరిబాబు, ఆదినారాయణ, చిన్న యల్లప్ప, పద్మ, రమణ రెడ్డెప్ప, చిన్న మ్మ, సుమతి రోజా పాల్గొన్నారు.

## 22 మందిపై బైండవర్ కేసులు

కలికిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు పాతకేసుల్లో ఉన్న నింధితులు, సారాకేసులపై ఉన్న నిందితు లపై బైండోవర్ కేసులు నమోదు చేసి శుక్రవారం తహశీల్దార్ భాగ్యలత ముందు హాజరుపరిచినట్లు ఎస్ఐ లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కాని స్టేబుల్ రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు యువతకు ఆదర్శం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



కడప నగరంలో పశు వైద్యశాల జిల్లా కోర్టు ఆవరణలో లాయర్లు, డాక్టర్లు మరియు పట్టభద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెదేపాను బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీఎస్ అమీర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నగరంలో ప్రచారం చేసి అనంతరం మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ యువతకు చేసింది శూన్యమన్నారు. యువతకు నారా చంద్రబాబునాయుడే ఆదర్శ మన్నారు. కార్యక్రమంలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మలపాటి సుబ్బ రాయుడు, తెలుగు యువత నగర నాయకులు నూర్ బాషా పాల్గొన్నారు.

## పంట నమోదు, ఈకేవైసీపై సమావేశం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం వ్యవసాయా ధికారి కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో శుక్రవారం మండల వ్యవ సాయాధి కారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పంట నమోదు, ఈకేవైసీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు రబీ పంట నమోదు చేయించుకొనేందుకు చివరి అవకాశమని సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పక చేయించు కోవాలన్నారు. ప్రతి రైతుతో ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆయా నెలకు సంబంధించిన రైతు భరోసా మాసపత్రిక పుస్తకాలను సిబ్బందికి అందిం చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన పుత్తా

కమలాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



కమలాపురం నగర పంచాయతీలోని నాయీ బ్రాహ్మణవీధికి చెందిన తెదేపా కార్యకర్త సిరన్నగారి శేషయ్య స్వగృహం లో ఆయన తండ్రి సిరన్నగారి వెంకట సుబ్బన్న భౌతిక కాయాన్ని పుత్తా నరసిం హా రెడ్డి సందర్శించి ఘన నివాళి అర్పించారు. ఆయన వెంట నాయకులు దాది రామయ్య, మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషా, దివాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఐటీడీపీ అబ్దుల్ నబీ, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

కమలాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



కమలాపురం మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామం దళితవాడలో శుక్ర వారం బాల్య వివాహం చేయడానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు సమా చారం రావడంతో ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా అడ్డుకొని జరుగు తున్న ఏర్పాట్లను నిలిపారు. కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సుజా మణి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామం దళితవాడకు చెందిన చీర్ల బాలయ్య అనే యువకుడు కమలాపురం నగర పంచాయతీ కె.అప్పాయపల్లె పైడిమాను కాలనీకి చెందిన ఒక మైనర్ బాలికను వివాహం చేసుకోవాలని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియడంతో ఆ వివాహాన్ని నిలిపి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కమాండ్ కంట్రోల్ సిబ్బంది సేవలు అభినందనీయం

### – అభినందించిన ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



జిల్లాలో ఇటీవల కాలంలో వివిధ కేసుల్లో అత్యుత్తమ సేవ లందించిన కమాండ్ కంట్రోల్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. స్ఫూర్తిదాయకమైన సేవలందించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టను మరింత అనుమడింపజేశారని జిల్లా ఎస్పీ కొనియాడారు. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు పట్టణాల్లో కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా నేరాల నిరోధానికి పోలీసు సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ తుషార్‌డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్, అదనపు ఎస్పీ నీలం పూజిత, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

**మహిళా పోలీసు సేవలు అభినందనీయం**

అత్యుత్తమ పనితీరు కనబరిచిన మహిళా పోలీసులను ప్రత్యేకంగా అభినం దించి ప్రశంసా పత్రాలను ఎస్పీ అన్బురాజన్ అందజేశారు. బాల్య వివాహాలు అరికట్టడంలో, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో మహిళా పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. శుక్రవారం నగరంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ లో హాలులో ఇటీవల కాలంలో విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన మహిళా పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

కడప క్రైం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



జిల్లా పోలీసు కార్యాలయంలో హోం గార్డుగా విధులు నిర్వర్తిస్తూ అనా రోగ్యం తో మరణించిన వై.శ్రీనివాసులు (హోం గార్డు 207) కుటుంబానికి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రూ.2లక్షలు ఆర్థిక సాయాన్ని చెక్కురూపంలో శుక్ర వారం పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అందజేశారు. హోంగార్డు వితరణ నిధి నుంచి ఈ ఆర్థిక సాయం అందజేశా మన్నారు. హోంగార్డు శ్రీనివాసులు సతీమణి రమాదేవికి జిల్లా ఎస్పీ ఈ సహా యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ఎల్లప్పు డూ అండగా ఉంటుందని ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ తుషార్‌డూడి, ఏఎస్పీలు ప్రేర్ణకుమార్, నీలం పూజిత పాల్గొన్నారు.

## ప్రతి ఫ్రైడే డ్రైడే నిర్వహించాలి : ఏడీఎంహెచ్‌వో

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



ప్రతి ఫ్రైడే తప్పని సరిగా డ్రైడే నిర్వహించాలని అడిషనల్ డీఎం హెచ్‌వో డా.ఖాదర్ వలీ అన్నారు. స్థానిక కట్టకింద హరిజనవాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాల్లో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఖాదర్ వలీ మాట్లా డుతూ ఎక్కడా మురికి నీరు ఉంటుందో అక్కడ రోగాలు పొంచి ఉంటాయని తెలిపారు. మురికి నీళ్లలో అనేక రకాల దోమల లార్వా వదులుతాయన్నారు. వాటి ద్వారా అనేక రకాల జబ్బులు వస్తాయని సూచిం చారు. ఎవరికైనా జ్వరం సోకిందనే అనుమానం వస్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా మీకు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలన్నారు. డా.శ్రావణి లాంటి నైపుణ్యం కలిగిన డాక్టర్లు ఉంటారన్నారు. మెరుగైన వైద్యం అందుతుందన్నారు. కార్యక్ర కమంలో కేంద్రం వవైద్యాధికారి డా.శ్రావణి, ఏఎన్ఎం శివకుమారి, ఆశా వర్కర్ బాల చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దోమలతోనే విషజ్వరాలు

### జిల్లా మలేరియా అధికారి మనోరమ

ఖాజీపేట ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని రావులపల్లె గ్రామం లో "విష జ్వరంతో మహిళ మృతి " దీనిపై విచారించేందుకు జిల్లా మలేరియా అధికా రిణి మనోరమ, ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్. ముబీన్ గారి ఆధ్వర్యంలో వారి వైద్య బృందం తో రావులపల్లె గ్రామానికి చేరుకొని మృతి చెందిన మహిళ గృహం వద్దకు వెళ్లి ఆమె భర్తతో ఎలా మృతి చెందింది అన్న వివరాలు తెలుసుకున్నారు. గ్రామం లో ఏమైనా ఇంకా జ్వరాలు ఉన్నాయా అని గ్రామస్తుల్ని అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో ప్రస్తుతం ఎలాంటి జ్వరాలు లేవని జిల్లా మలేరియా అధికారిణికి, మండల అధికారులకు గ్రామంలోని ప్రజలు తెలి యజేశారు. జిల్లా అధికారిణితో పాటు డాక్టర్, వారి వైద్య బృందం గ్రామ మంతా కలియతిరిగి జ్వరాల సర్వే, లార్వా సర్వే ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో చేపిం చారు, గ్రామంలో ఎక్కడ జ్వరాలు గాని, లార్వాలు గాని లేవని తెలియజేశారు. ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్. ముబీన్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రైడే పాటిం చాలని, దోమతెరలు రాత్రి సమయంలో తప్పకుండ వాడాలని ఆమె ప్రజలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగ భూషణం, సిహెచ్‌ఓ వెంకటసుబ్బమ్మ, పిహెచ్ యన్ అరుణకుమారి, సూపర్ వైజర్స్ సునీల్ కుమార్, కృష్ణప్రియ, ఏయన్‌యం సుజాత, ఆదిలక్ష్మి,ఆశా కార్య కర్తలు ఎలిసమ్మ, ఆరోగ్య మేరీ పాల్గొన్నారు.

## పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పోరెడ్డి సుజాత ఫౌండేషన్ అధినేత పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సబ్ రిజిస్టర్ కార్యాల యం సమీపంలో ఆంజనేయ స్వామి దేవా లయం ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ గడిచిన సంవత్సరకాలంగా పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమం నిత్యం కొనసాగించాలన్న ఉద్దేశంతో ప్రతి నెల 24వ తేదీన పట్టణంలో ఏదో ఒకచోట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి , సౌరి సుభాష్ రెడ్డి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి కంభం వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ స్టేట్ కన్వీనర్ సుధాకర్ మాదిగ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హు లందరికీ లబ్ది చేకూరుతుం దని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉద యం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ఖాదరాబాద్‌లో సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్ర మంలో ఆయన పాల్గొనగా, మరో వైపు ఎమ్మెల్యే సతీమణి రాచమల్లు రమాదేవి పలువురు వైసీపీ మహిళా నేతలు తన వెంటరాగా కదరాబాదులోని రామాలయం వీధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను విస్తృ తంగా ప్రజలలోకి తీసుకువెళ్ళి వారికి పథకాలపై అవగాహన కల్పిస్తూ, జగన్మో హన్ రెడ్డి ప్రభు త్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, ఎంపీపీ శేఖర్ యాదవ్, యువ నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఎంపిటీసీ గోపాల్, నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సూర్యానారా యణ, వైసీపీ సీనియర్ నాయకుడు కాకర్ల నాగశేషా రెడ్డి, ఆసుపత్రి అభివృద్ది కమిటీ సభ్యులు ధనలక్ష్మి పార్వతి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసి స్కూలు పిల్లలకు చేయూత

### – ఏవీఎం అధినేత ప్రిన్స్ వంజా



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

ఝూర్ఖండ్ రాష్ట్రంలో ఆర్గోల్ వంజా మేరీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న మార్నింగ్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూ లులో ఇటీవల జరిగిన ఒక కార్య క్రమం లో ముఖ్య అతిథిగా ప్రిన్స్ వంజా పాల్గొ న్నారు. 2015లో ఏవీఎం సంస్థ ఆదివాసి పిల్లల కోసం స్కూలు నడుపుతున్నా మని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతో కృషి చేసి స్కూలును ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. కరోనా కారణంగా ఎన్నో స్కూళ్లు మూతబడ్డా తమ సంస్థ ఆ విపత్తుని ఎదుర్కొన్నా మన్నారు. మంచి విద్యను అందించడం తమ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా తమ సంస్థ ముందు కెళ్తోందని ప్రిన్స్ వంజా అన్నారు. ఈ సందర్భంగా బడి పిల్లలకు లంచ్ బాక్స్‌లు అందజేశారు. ఝూర్ఖండ్ కోఆర్డినేటర్ డా.సంగీత హోరో, ప్రధానోపాధ్యా యురాలు ఎమిలీ డాంగ్, అధ్యాపకులు, పిల్లలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవస్థ దెబ్బతింటోందని సిపిఎంచే ధర్నా

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి వ్యతిరే కంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్ర వారం ధర్నా నిర్వహించారు. స్థానిక బెంగుళూరు బస్టాండులో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీ కోతలు విధించిందని, ఎరువులపై సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులురెట్టింపు అయ్యా యని, ఆత్మహత్యలు పెరిగాయని, కౌలు రైతులను కనీసం గుర్తించడానికి కూడా ప్రభు త్వం నిరాకరించందని విమర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌లను ఎత్తి వేశారని, బడ్జెట్‌లో సంక్షేమ నిధులు తగ్గిపోయాయిన, ప్రజాపంపిణీ సరఫరా అయ్యే సబ్సిడీ బియ్యాన్ని రద్దు చేశారని వివరించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీ క రణ ఆపలేదని బిజెపి రాష్ట్రం పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా పార్లమెంటులో సభ్యులు నోరెత్తడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయ కులు వెంకటేష్, రెడ్డిప్రసాద్, చంద్రశేఖర్, చాంద్‌బాషా, శివయ్య, పవన్ పాల్గొన్నారు.

# అరాచక పరిపాలనకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



వైసీపీ అరాచక పాలనకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పందిళ్లపల్లి, కుర్నూతల గ్రామాల్లో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంటింట ప్రచారం నిర్వహించి వైసీపీ చేస్తున్న రాజకీయ అక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఇసుక దందాలు, అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నిస్తే వారిపైన అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది వైసీపీ అక్రమాలను బయట పెట్టి వారి అరాచకాలు అంటకడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు అజ్మతుల్లా, కుర్రపోతుల రాజశేఖర్, నాగార్జున, చిన్న రెడ్డయ్య, రమణ, వేమన వెంకటరమణ, మల్లికార్జున, కృష్ణ, నాగార రామాంజనేయ, వార్డు మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నాంది కోడూరు పంచాయతి

**ఉపసర్పంచ్ తోట శివసాయి**

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలో అభివృద్ధికి నాందిగా కోడూరు పంచాయతి పనిచేస్తున్నదని రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వేకోడూరు పట్టణంలోని గ్రామ పంచాయతి నందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలను, నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఎంతో కార్యదీక్షాపరులై పని చేస్తున్నారని అందుకు నిదర్శనంగా రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డిలు చక్కటి సహకారాన్ని అందించి కొన్ని సంవత్సరాలుగా న్యూక్రిష్ణానగర్, ఉంగరాలనగర్, డాల్ఫిన్‌డేల్ స్కూల్ వెనుక భాగంలో ఉన్న వీధిరోడ్లకు ఎంతో ఉన్నత భావాలతో రోడ్లు నిర్మిస్తున్నామని, అభివృద్ధికి నిదర్శనంగా రైల్వేకోడూరు పట్టణంలో వీధి రోడ్లను నిర్మిస్తున్నామని ప్రజల సహకారం, సౌలభ్యం కోసం అభివృద్ధిని సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందుకు నిదర్శనం ఎమ్మెల్యే, కొరముట్ల, రామిరెడ్డి ధ్వజారెడ్డి, తమ పార్టీ ముఖ్యుల కృషి అమోఘమని తోట శివసాయి అన్నారు. రానున్న రోజుల్లో ప్రతిఒక్కవీధిలోను సిమెంట్ రోడ్లను, పరిశుభ్రతను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో పంచాయతికి చెందిన గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పునర్‌వైభవం తథ్యం

పులివెందుల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం తథ్యమనే పరిస్థితులు ప్రస్తుతం కేంద్రంలోను, రాష్ట్రంలోను కనిపిస్తున్నాయని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇండియాటుడే సీఓటర్స్ మూడ్ ఆఫ్ ద నేషన్ తాజా సర్వే ప్రకారం ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ పార్టీకి 191 సీట్లు వస్తాయని చెప్పడం జరిగిందన్నారు. అంటే గత ఎన్నికల కంటే 139సీట్లు పెరుగుతాయన్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 52లోక్‌సభ సీట్లు మాత్రమే వచ్చాయి, దీన్నిబట్టి కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా భారీగా పుంజుకుంటున్నట్లు అర్థమవుతోందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోపు కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుని దాదాపు 300లోక్‌సభ సీట్లతో గెలుస్తుందని తులసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్రంలో వైకాపా పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతోందన్నారు.

# కోటి రూపాయల వ్యయంతో ఇసుకపల్లెలో శ్రీకృష్ణ ఆలయానికి భూమిపూజ

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మండలంలోని ఇసుకపల్లె(ఎంజిపురం)లో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి న్యాయవాది, వైకాపా నేత కొండూరు శరత్‌కుమార్‌రాజు శుక్రవారం భూమిపూజ చేశారు. కోటి రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆలయ భూమిపూజ కార్యక్రమంలో విశ్వనాథ్‌రాజు, ఎంపిటిసి మధుబాబు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

దువ్వూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం తరుపున శనగల కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ రమాకుమారి, మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన శనగలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గాను ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. మండలంలోని పెద్దజొన్నవరం, జిల్లెళ్ళ, మాచనపల్లె, నేలటూరు గ్రామాల్లో రైతులు శనగ పంట సాగు చేశారన్నారు. వీరి కోసం ప్రభుత్వం శనగలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రభుత్వం తరుపున క్వింటాళుకు రూ.5335 చెల్లించి కొనుగోలు చేస్తారన్నారు. రైతులకు సంబంధించిన డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం శనగలు కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ముందుగా శనగలు కొనుగోలుకు నమోదు చేసుకున్న వారికి సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుందని అప్పుడు కేంద్రానికి వచ్చి విక్రయించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**–రాయచోటి కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు**

రాయచోటి.ఫిబ్రవరి24 ప్రభాతవార్త



న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక న్యాయవాదులు రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాలని అఖిలభారత న్యాయవాదులు సమైఖ్య అన్నమయ్య జిల్లా కమిటి డిమాండ్ చేసింది. శుక్రవారం రాయచోటి కోర్టులో విధులు బహిష్కరించిన అనంతరం వారు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ప్లెక్సీ వద్ద సమావేశం ఏర్పాటు చేసి న్యాయవాదులపై జరిగే దాడులను వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణా రాష్ట్రం రంగారెడ్డి కోర్టులో విధులకు హాజరై తిరగి వస్తున్న సందర్భంలో న్యాయవాది సరేంద్రపై ప్రత ర్థిలు దాడి చేసి, హత్యచేయడం క్షమించరాని నేరమన్నారు. దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడి చేసిన కేసులు వందల సంఖ్యలో ఉన్నాయని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత న్యాయవాదుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఈశ్వర్, అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సమితి అధ్యక్షులు రాజకుమార్ రాజు జిల్లా సహాయ కార్యదర్శి రమణ, హుమాయూన్ బాషా, ఐఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాష, రవిశంకర్ న్యాయవాది నిరంజన్ పాల్గొన్నారు.

# ఆదర్శంగా, పారదర్శకంగా జగన్ పాలన

**– రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి**

**– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



ఆదర్శంగా, పారదర్శకంగా జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె సచివాలయ వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథుల సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు సమిష్టిగా జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఇంటింటా వివరించాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అన్న ఆయన ఏది చెప్పినా ఖచ్చితంగా చేసి తీరుతారన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సమ న్యాయం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి దేవుడి దయ, ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలోనూ వర్షాలు సమృద్ధిగా కురిశాయన్నారు. ఇప్పుడు జగన్ పాలనలో కూడా వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయన్నారు. అదే చంద్రబాబు పాలన అంటే కరవు గుర్తుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సిద్దక చంద్రారెడ్డి, సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, రమణయ్య, వెంకటరమణ, జనార్దన్‌రెడ్డి, గద్దం ప్రభాకర్‌రెడ్డి, మీరావలీ, ఎంపీటీసీలు, దస్తగిరి, జగన్ మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర్ నాయుడు, ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవ్‌రెడ్డి, రఫీ, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, కొండా ప్రసాద్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి, దుర్గయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు, నన్నే సాబ్, చాన్‌బాషా, జాకీర్, బాబ్‌జాన్, నాసిర్, అన్వర్, సాదక్, ఇస్మాయిల్, వార్డు మెంబర్ వరుణ్‌కుమార్, బీసీ సెల్ విజయ భాస్కర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డు తొలగింపు

**– మళ్లీ మళ్లీ భూ ఆక్రమణ – చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

సిద్దవటం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 11వ బెటాలియన్ ఆనుకొని ఉన్న పెద్దపల్లి గ్రామం సర్వే నెంబరు 568/5లో 1.05 ఎకరాల విస్తీర్ణం పలుమార్లు భూ ఆక్రమణ జరిగినా రెవెన్యూ అదికారులు చోద్యం చూస్తూ ఉండడంతో పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంలో ప్రభుత్వ భూమిలో ఎవరైనా ప్రవేశించినా ఆక్రమణలు చేసినా చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. కానీ భూ ఆక్రమణదారులకు అలాంటివేవీ పట్టకుండా ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును సైతం తొలగించి ప్రభుత్వ భూములను ఆక్రమణ చేస్తూ ఉన్న ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా ఉండడంపై రెవెన్యూ అధికారులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిద్దవటం, భాకరాపేట ప్రధాన రహదారికి దగ్గరలో భూ ఆక్రమణలు జరుగుతున్న విషయం కింది స్థాయి రెవెన్యూ అధికారుల హస్తంతో యథేచ్ఛగా భూ ఆక్రమణలు జరుగుతున్నాయని పలువురు బహిరంగంగానే తెలుపుతున్నారు. కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది భూ ఆక్రమణదారులకు సహకరిస్తూ ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే మళ్లీ మళ్లీ భూ ఆక్రమణలు జరగడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేస్తే తప్ప భూ ఆక్రమణలపై చర్యలు తీసుకునే పరిస్థితులు లేకుండా పోయాయి. ప్రభుత్వ భూములపై గ్రామ రెవెన్యూ అధికారి పర్యవేక్షణ ఉన్న భూ ఆక్రమణలు జరగడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములు ఆక్రమణలు కాకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినా ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందని చెప్పొచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

# రాష్ట్ర నూతన గవర్నర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన పాటూరి

చిట్వేలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్‌నగర్, ఆయన సతీమణిని శుక్రవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు వైసిపి సీనియర్ నాయకులు, క్లాస్–1 కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గవర్నర్ దంపతులను శాలువాతో సన్మానించారు. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా, కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తిగా పదవులు చేపట్టి, చట్టంపై అవగాహన గల మీలాంటివారు రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించబడడం శుభ పరిణామమని పాటూరి శ్రీనివాసులురెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ పత్రాల పరిశీలన

**స్క్రూటినిలో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ**

కడప, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో శుక్రవారం తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్,రిటర్నింగ్ అధికారి సాయి కాంత్ వర్మ పరిశీలించారు. ఈ పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఎన్.రమణయ్య నామినేషన్ పత్రం తిరస్కరణకు గురైందని వారు తెలిపారు. దీంతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో వైకాపా పార్టీ తరుపున పి.రామసుబ్బారెడ్డి ఒక్కరే ఉన్నారు. కాగా ఈ నెల 27వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. డిఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో విజయ కుమార్ పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వీరభద్రుడి పారువేట ఉత్సవం

**– భక్తిశ్రద్ధలతో శ్రీమహాసరస్వతి పూజ**

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



భద్రకాళీ సమేత వీరభద్రుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం 10వ రోజు ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, వీరభద్రుడి పారు వేట ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దశరథరామిరెడ్డి, ఆలయ ఈవో రమణారెడ్డిల ఆధ్వర్యంలో నందుల మఠం శశిభూషణ సిద్ధాంతి శిష్య బృందంచే వీరశైవ ఆగమ ఆచారత్వమున ధ్వజారోహణ, కంకణ విసర్జన, వసంతోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలాగే స్వామి, అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య స్వామి కృష్ణయ్య స్వాముల ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హంస వాహనోత్సవంపైన భద్రకాళీ సమేత వీరభద్రుడు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవల సందర్భంగా టీటీడీ హిందూ దర్మ ప్రచార పరిషత్ వారిచే ఏర్పాటు చేసిన చెక్క భజన కార్యక్రమం భక్తులను అలరించాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10వ రోజు భద్రకాళీ సమేత వీరభద్రాలయం జరిగిన కార్యక్రమాలకు హాజరైన భక్తజనం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.

## ప్రతిపక్ష నేత చంద్రబాబు

# కడప పర్యటన రద్దు

కడప వైద్యవిధానం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటన రద్దు రావడం జరిగింది. ఈనెల 25వ తేదీ కడప జిల్లా పర్య టించాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయన పర్యటన రద్దయింది. ఇటీవల నందమూరి తారకరత్న కాలం చెల్లిడంతో, ఆయన కర్మకాండ కార్యక్రమాలు హాజ రు కావాల్సి ఉండగా జిల్లా పర్యటన రద్దయినట్టు టిడిపి నాయకులు తెలిపారు. కడప, కర్నూలు, అనంతపురం 3 జిల్లాలకు సంబంధించిన తెలుగుదేశం నాయకులు, సమన్వయ కమిటీ మెంబర్లు, కన్వర్లతో కడపలో నేడు జరగాల్సిన సమావేశం రద్దయినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా రామయ్యకు గోల్డ్ మెడల్

చాపాడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



మండలంలోని పల్లవోలు గ్రామానికి చెందిన మొగిలి రామయ్య. దేశ రాజధాని ఢిల్లీలోని, కీటక విభాగంలో, పీహెచ్డీ పూర్తి చేయడంతో పాటు, భారత ఉపరాష్ట్రపతి జగదీష్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకొని ఔరా అనిపించాడు. మొగిలి రామయ్యనిరుపేద కుటుంబం చిన్నతనంలోనే తండ్రి విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో, తల్లి జీర్ణించుకోలేక మానసిక వేదనతో తనువు చాలించింది. అవ్వ గురమ్మ రామయ్యకు చేదోడు వాదోడుగా ఉంటూమం డలం కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకువిద్యనభ్యసించేందుకు తన వంతు సహకారాలు అందజేసింది. పదవ తరగతి ఉత్తీర్ణత అనంతరం కడప ఊటుకూరు వ్యవసాయ కళాక్షేత్రంలో అగ్రికల్చర్ డిప్లమా ఉపాధ్యాయుడు కిరణ్ సహకారంతో పూర్తి చేశాడు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో, ఏజీబీఎస్‌ఈ డిగ్రీ పట్టా పొందా డు. తెలంగాణలోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయే ట్ పూర్తి చేసి. ఢిల్లీలోని కీటక విభాగంలో. పరిశోధన. పీహెచ్డీ లో ప్రావీణ్యం సంపాదించాడు. కీటక విభాగంలో దేశవ్యాప్తంగా ఎనిమిది ఉద్యోగాల భర్తీలో మొగి లి రామయ్య స్థానం సంపాదించుకోవడం హర్షించదగ్గ విషయం. శుక్రవారం దేశ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.

# వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

సంబేపల్లి.ఫిబ్రవరి24 ప్రభాతవార్త



సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లి గ్రామం కొండావాండ్లపల్లికి చెందిన బిజెపి ఓబిసి మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్ ఇచ్చిన తేనేటి విందులో శుక్రవారం బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వై.సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశం భవిష్యత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులను దారి మళ్లిస్తున్నారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్యయోజన పథకం సరిగ్గా అమలు చేయడం లేదన్నారు. వేరే స్కీమ్‌లకు దారిమళ్లిస్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్ర ప్రజలే వైసిపి గట్టిగా గుణపాఠం చెపే ్ప రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ విందులో మాజీ బిజెవైఎం జాతీయ కార్యదర్శి సరేష్, రఘురాంరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో అమ్మవారికి వెండి పద్మం

**ప్రత్యేక దీపాలతో 102 మంది మహిళలు**

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళామండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, దేవతి లలితతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు దాతల సహకారంతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి వెండి ఉత్సవ విగ్రహం, వెండి తామర పువ్వు పద్మం నూతనంగా ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం 102 మంది ఆర్యవైశ్య మహిళలు కలిసి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారి వెండి పద్మంతో పాటు పలు సామాగ్రికి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మహాలక్ష్మి దేవాలయం నుండి 102 మంది మహిళలతో కలిసి ప్రత్యేక ద్వీపాలతో అమ్మవారిశాలకు వెండి పద్మంను ప్రత్యేక బ్యాండు మేళతాళాల మధ్య తీసుకువచ్చారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి వెండి పద్మంను, వెండి తామరపువ్వును ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు కమిటీ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి ఇప్పటికి అనేక దఫాలుగా అవసరమైన వెండి సామాగ్రిని దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో సహకరించిన పలువురు ఆర్యవైశ్య దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజులలో అమ్మవారికి అవసరమైన సామాగ్రిని మరెన్నో కూడా ఏర్పాటుచేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ దర్శి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పబ్బతి సత్యనారాయణ, చక్రపాణి, మాలేపాటి సురేష్ బాబు, చలపాటి రవి, ఉరిమి సుబ్బారావు, జూటూరు వెంకట రవి కుమార్, బెస్తవేముల శ్రీనివాసులుతో పాటు పలువురు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఓలేటి సురేంద్ర కుమార్, గ్రంధి నాగార్జున, వాసవీ క్లబ్ అధ్యక్షులు చిందుకూరి శివ కుమార్, ఆవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు సముద్రాల మాధవీ లత, సెక్రటరి పెసల శ్రీవాణి, ట్రెజరర్ దరిశా సౌజన్య, జూటూరు కళ్యాణి, ఉరిమి పద్మ, పేర్ల కళ్యాణి, వల్లంకొండు శారద, కొండపల్లి నవ్య, దేవతి లక్ష్మీదేవి, పబ్బతి శ్రీదేవి, గంగిశెట్టి ధనలక్ష్మీ, బచ్చు నాగలక్ష్మీ, ముచ్చర్ల సుజాత, వందవాశి ధనమ్మతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు, వాసవీ, వనిత క్లబ్, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా జె.బి. ఆసుపత్రి

కడప, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



అత్యాధునిక టెక్నాలజీతో కడప నగరం నడిబొడ్డున జేబీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను తీసుకురావడం ఎంతో అభినందనీయమని ఇందుకు శ్రీకారం చుట్టిన జేబీ ఆసుపత్రి అధినేతలు డా. ఎస్. జహంగీర్ బాషా, డా. ఎ.జయభారతిలను నగర మేయర్ కె. సురేష్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.కడప ఆర్టీసీ బస్టాండు ఎదురుగా సింహపురి కాలనీలో పూర్తిస్థాయిలో ఆర్థోకేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రిని కడప నగర మేయర్ సురేష్ బాబు, వైసీపీ నేత అహ్మద్ బాషాలు ప్రారంభించారు. సందర్భంగా మేయర్ సురేష్ బాబు, అహ్మద్ బాషాలు మీడియాతో జహంగీర్ బాషా దంపతులు పలు ఆసుపత్రులలో వైద్య సేవలు అందించి ఉత్తమ వైద్యుడుగా పేరుతెచ్చుకున్నారన్నారు. ఈ ఆసుపత్రి సేవలను జిల్లావాసులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం ఆసుపత్రి అధినేతలు జహంగీర్ బాషా, జయభారతిలు మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు పూర్తి ఆర్థోపెడిక్ చికిత్సలు అనగా ప్రైమరీ, రివిజన్ రీ ప్లే స్మెంట్ సర్జరీలు, కి హెరీల్ సర్జరీలు, కాంప్లెక్స్ ట్రామ కండిషన్లకు అత్యాధునిక పరికరాల చేత అత్యాధునిక ఆపరేషన్ చేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగి, డాక్టర్ జయ భారతి బాబాయి రమేష్ రెడ్డి, గాయత్రి నేత్రాలయ కంటి వైద్య నిపుణులు డా.శశి బిందు, ఎస్ఆర్ఎస్ డయాగ్నోస్టిక్ అధినేత డా.వంశీకృష్ణ డా. ప్రమోద్, డా. సతీష్, డా. విజయనరసింహారెడ్డి, డా. సుబ్బారెడ్డి, డా. శివానందరెడ్డి, డా. క్రాంతి, డా.ఉబేదుల్లా, డా.వెంకటేశ్వర్లు, శాంతినికే తన్ కరస్పాండెంట్ ఇలియాస్ రెడ్డి, జనవికాస్ సేవా సమితి అధ్యక్షుడు ఎస్ఎండీ తాహీర్, వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బీసీ నాయకులు పసుపులేటి మనోజ్ కుమార్, కార్పొరేటర్ భాస్కర్వర్మ, శ్రీరంజన్, హాస్పిటల్ పీఆర్డీఓ ఓబయ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తూనికల కొలతల అధికారులు తనిఖీ

నందలూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



నందలూరు మండలంలో ఉన్న చౌకదుకాణాల్లో ఉండే తక్కెళ్లు తూనికలు, కొలతల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆర్ అండ్ బి బంగ్లాలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికలు, కొలతల అధికారి నాగరాజు మాట్లాడుతూ గత 2 రోజుల ముందు మండలంలోని దుకాణదారులకు వారి యొక్క తక్కెళ్లను పరీక్షించుకోవాలని నోటీసులు జారీ చేశామని అందులో భాగంగా శుక్రవారం ఆర్ అండ్ బి బంగ్లాలో కార్యక్రమాన్ని నిర్వహించామని ఇందులో మండలంలోని దుకాణదారులు వారి తక్కెళ్లను తీసుకుని వచ్చి తూకం, రాళ్ల బరువును తక్కెడ యొక్క పరిస్థితిని పరిశీలించి కొన్నింటికి ముద్రలు వేసి ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో నోటీసులు అందజేసిన ప్రతిఒక్క దుకాణదారుడు హాజరై వారి యొక్క తనిఖీలు చేయించుకొని ప్రభుత్వ ముద్రను వేసుకోవాలని ఆయన అన్నారు. హాజరు కాని దుకాణాలపై పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి 2 సంవత్సరాలకొకసారి దుకాణాలను పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

వేంపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



విద్యార్థులు లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలలో పదో తరగ తి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ పరీక్షల్లో ఏ విధంగా మంచి ఉత్తీర్ణత సాధించాలో విద్యార్థులకు ఆయన చక్కగా వివరించారు. అంతేకాకుండా చదువులో రాణించి మంచి గుర్తింపు సాధించాలని, తల్లిదండ్రుల కలలను సాకారంచేయాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. భవిష్యత్తులో స్థిరమైన స్థానం సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి విద్యను కష్టపడి చదివే కంటే ఇష్టపడి చదవాలని, అప్పుడు అనుకున్న విజయం సాధించవచ్చునని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్య సాధనను ఏర్పాటు చేసుకుని మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎంపీపీస్ ఉర్దూ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడిని అడిగి పలు విషయాలను ఆరా తీశారు. జడ్పీ ఉర్దూ స్కూల్‌లో ఆయన హెచ్ఎం ఖాజాపర్వీన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు విజయకుమారి, ఖాజాపర్వీన్, వెంకట రమణయ్య, వనిపెంట షకీలా, ఉపాధ్యాయులు, ధర్మారెడ్డి, షఫీల్లాహ్ అజీజుర్ రెహమాన్, నాగరాజు, షాకీర్, హుసేన్, కామేశం, ఖాదర్ మొహిద్దిన్, సలాం, సరస్వతి, ఫయాజ్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసీల్దారు ఆవరణలో కంప చెట్లు తొలగింపు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని తహసీల్దారు కార్యాలయం ఆవరణలో శుక్రవారం జేసీబీతో కంప చెట్లు తొలగించారు. తహసీల్దారు ఉదయ్ భాస్కర్ రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ దగ్గరుండి పరిసరాలను శుభ్రం చేయించారు. కంపచెట్లు అధికంగా పెరగడంతో వాటిని తొలగించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ అసిస్టెంట్ శివారెడ్డి పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**–కలెక్టర్ గిరీషా పిఎస్**

రాయచోటి .ఫిబ్రవరి24 ప్రభాతవార్త



ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్, అనీమియా తదితర అంశాలపై మెడికల్ ఆఫీసర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటకే వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తోందన్నారు. డాక్టర్లు ఇంటి వద్దకే వెళ్లి రోగులకు వైద్య సేవలు అందిస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. డాక్టర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సాధారణ ఆరోగ్య సమస్యలు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, శిశువులకు రక్తహీనత ఉన్నవారికి షుగర్ వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ సమస్య ఉన్నవారికి మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. రక్తహీనతతో బాధపడే వారికి ఐరన్ ట్యాబ్లేట్‌లు, పౌష్టికాహారం అందేటట్లు చూడాలన్నారు. పాఠశాలల వారిగా అనీమియా విద్యార్థులను గుర్తించి రక్తహీనత నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కంటి వెలుగు స్క్రీనింగ్ పక్కాగా జరగాలన్నారు. 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి డాక్టర్లు తప్పకుండా కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్‌వో డా.కొండయ్య, మెడికల్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.